క్లుప్తంగా

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



డోర్నకల్ : పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ స్వాతి బిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని చెప్పారు. తాము పేద కుటుంబాల జాబితాను తహసీల్దార్‌కు అందించామని తెలిపారు. తొలుత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి నాగేశ్వర్‌రావు, పోగుల శ్రీనివాస్ గౌడ్, ప్రభేశ్, జన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

కేసముద్రం: టాటాఏస్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 18 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పోలీసులు పట్టుకున్న ఘటన కేసముద్ర విలేజ్ సమీపంలో గురువారం జరిగింది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం విలేజ్‌కి చెందిన నారబోయిన మధు అనే వ్యక్తి టాటాఏస్ వాహనంలో 18 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నెక్కొండ వైపునకు తరలిస్తుండగా, సమాచారం మేరకు వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు టాటాఏస్ వాహనం సీజ్ చేసి, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



తొర్రూరు రూరల్ : మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విస్సంపెల్లి బాలకృష్ణ కొడుకు రోహిత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. మంత్రి వెంట మాజీ సర్పంచ్ విస్సంపెల్లి బాలకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ బొర్ర శంకర్, యూత్ నాయకుడు చింత భాస్కర్, తదితరులున్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం : మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మందాటి యాకాంబ్రం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి సర్పంచ్ బట్టు శ్రీనివాస్ గురువారం రూ.10 వేల సాయం అందజేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు చాగంటి కిషన్, శివారపు శ్రీధర్, చిట్యాల వీరన్న, సోమారపు మదార్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

దంతాలపల్లి : మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన పెండం నాగేష్‌కు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం రూ.31 వేల సాయం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు వన్నాల సాగర్ మాట్లాడారు. నాగేష్‌కు చెందిన పవర్ లూమ్స్, షెడ్లు దెబ్బతినడంతో రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ సూచనతో సాయం అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వంగ అమరేందర్, బుదారపు చంద్రమౌళి, జిగిజర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో సీఐ పూజలు

మరిపెడ రూరల్ : మండలంలోని వీరారంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ దాత, హుజురాబాద్ సీఐ బొల్లం రమేశ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన్ను ముదిరాజ్ కులపెద్దలు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుస్సా నర్సయ్య, ఉపసర్పంచ్ చింతల లింగయ్య, ముదిరాజ్ కులపెద్దలు జెట్టి మల్లయ్య, దుస్సా వెంకన్న, లాలు, జీపునర్సయ్య పాల్గొన్నారు.

సాయి మందిరంలో దాతలకు సన్మానం



మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి మందిరంలో అన్నదానానికి సహకరించిన దాతలైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఘనపురపు అంజయ్య–సుభాషిణి దంపతులను సన్మానించారు. అంజయ్య పుట్టినరోజు సందర్భంగా భక్తుల అన్నదానానికి రూ.25 వేలు అందజేశారు. శ్రీరంగం కృష్ణమూర్తి, గుమ్మడవెల్లి లచ్చయ్య అన్నదానానికి ఆర్థిక సహకారం అందించగా వారిని సన్మానించారు. కార్యక్రమంలో అన్నదాన కమిటీ అధ్యక్షుడు నారాయణమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

సీఐకి..

డోర్నకల్ : సీఐగా నియమితులైన బి.ఉపేందర్ రావును పలువురు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు భిక్షంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సీఐని సన్మానించారు.

ఊరూరా అమరులకు నివాళి

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం తెలంగాణ అమరులకు మంత్రి సత్యవతి, ఎమ్మెల్యే రెడ్యానాయక్, నాయకులు, అధికారులు నివాళులర్పించారు. ఉద్యమకారులను సన్మానించారు.

–సాక్షి నెట్‌వర్క్



మరిపెడ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ రూరల్ : ఎలమంచిలితండాలో..



మహబూబాబాద్ : ప్రతిజ్ఞ చేయిస్తున్న రామ్మోహన్‌రెడ్డి



చిన్నగూడూరు : నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఇతరులు



మహబూబాబాద్ రూరల్ : జంగిలిగొండలో..



తొర్రూరు రూరల్: మధుకర్ తల్లిని సత్కరిస్తున్న మంత్రి



దోర్నకల్ : ఉద్యమకారులను సన్మానిస్తున్న చైర్మన్



కురవి: శ్రీశైలంను సన్మానిస్తున్న ఎంపీపీ



పెద్దవంగర: మౌనం పాటిస్తున్న ఎంపీపీ, అధికారులు



నెల్లికుదురు : నివాళులర్పిస్తున్న సీతామహాలక్ష్మి



గార్లలో..



కేసముద్రం : ఇనుగుర్తిలో..



దంతాలపల్లిలో..



తొర్రూరు : నివాళులర్పిస్తున్న అధికారులు, నేతలు



గూడూరు : మౌనం పాటిస్తున్న అధికారులు, నేతలు



బయ్యారం : ఉద్యమకారుడిని సన్మానిస్తున్న సర్పంచ్

చట్టాలపై అవగాహన అవసరం



మహబూబాబాద్ రూరల్ : చట్టాపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని టౌన్ సీఐ వై.సతీశ్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరు, ధర్మన్న కాలనీలో గురువారం రాత్రి నిర్వహించిన అవగాహనా సదస్సులో సీఐ మాట్లాడారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతిఒక్కరూ చట్టాలకు లోబడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం , సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్లు సూర్నపు సోమయ్య, బీ.అజయ్‌సారథిరెడ్డి, ఎస్సైలు విజయ రాంకుమార్, దీపికరెడ్డి, పీసీలు రమేశ్, దేవేందర్, సక్రాం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

దంతాలపల్లి : దాడి చేసిన ఘటనలో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని తూర్పుతండాకు చెందిన నూనావత్ రవిపై అతడి సోదరుడు నూనావత్ రమేష్ దాడి చేసినట్టు ఫిర్యాదు అందింది. రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

గూడూరు : ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ బానోతు సుజాత తెలిపారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణులకు సూపరింటెండెంట్ డాక్టర్ బి.వీరన్నతో కలిసి ఎంపీపీ చేతుల మీదుగా న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ సుజాత మాట్లాడారు. గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తద్వారా రక్తహీనతను అధిగమించొచ్చని చెప్పారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతకు పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ వెంకట్రాములు, డిప్యూటీ డీఎంహెచ్ఓ అంబరీశ్, తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీఓ రోజారాణి, సర్పంచ్ నూనావత్ రమేశ్ నాయక్, ఎంపీటీసీలు నూకల రాధిక, కత్తి స్వామి, దంత వైద్యుడు భరత్‌రెడ్డి పాల్గొన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుజాత

మొక్కల పెంపకంతో పర్యావరణ రక్షణ

మహబూబాబాద్ అర్బన్ : మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ రక్షణకు సమాజంలోని ప్రతిక్కరూ విరివిగా మొక్కలు నాటాలని అడిషనల్ డీఆర్‌డీఓ దయాకర్‌రావు, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి. అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బృందావనం గార్డెన్‌లో ఇస్టా సొసైటీ (స్వచ్ఛంద సంస్థ) ఆధ్వర్యంలో గురువారం వరల్డ్ రెయిన్ ఫారెస్టు డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్‌డీఓ దయాకర్‌రావు, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, ఖాళీ ప్రదేశాల్లో, అటవీ ప్రాంతాల్లో మొక్కలను పెంచడం అలావర్చుకోవాలన్నారు. మొక్కలు మానవ జీవన విధానానానికి చాలా ముఖ్యమని చెప్పారు. మొక్కల ఆవశ్యకతను వివరించారు. కాలుష్యని నివారిచేందుకు మొక్కలు పెంచాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రం, క్యలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్టా జిల్లా ఇంచార్జీ సచిన్, గణేష్, వెంకటేశ్వర్లు, వెలుగు శ్రావణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంస పత్రం అందజేస్తున్న దయాకర్‌రావు

పెంచిన వేతనాలు అమలు చేయాలని వినతి

మహబూబాబాద్ : మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాలను తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, నాయకుడు కాంపెల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగన్న, శ్రీనివాస్ మాట్లాడారు. కార్మికులతో అనేక ఏళ్లుగా తక్కువ వేతనం ఇస్తూ ఎక్కువ పని చేయిస్తున్నారని తెలిపారు. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచినా అమలు చేయడం లేదన్నారు. వెంటనే పెంచిన వేతనాలు ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీను, కృష్ణ, వీరన్న, పుష్పరాజ్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు, కార్మికులు

‘యాదవబంధు’ ప్రకటించాలి

నెహ్రూసెంటర్ : యాదవ కులస్తుల కోసం యాదవ బంధు ప్రకటించాలని యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవ యువత రిజర్వేషన్లు లేక అన్ని రంగాల్లో వెనకబడ్డారని తెలిపారు. పేద యాదవులకు రూ.10 లక్షలు చొప్పున అందించేలా యాదవబంధును ప్రకటించి వెంటనే అందించాలని ఆకాంక్షించారు. గొర్రెలను మేపుకునేందుకు వెళ్లే అటవీ అధికారులు, పొలాల్లోకి వెళ్లే భూయజమానులు దాడులకు దిగుతున్న క్రమంలో ప్రభుత్వం గొర్రెల పంపిణీకి బదులు యాదవబంధు ప్రకటించాలని కోరారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నేతుల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సందా మహేశ్, నాయకులు పోతుల దిలీప్, గోవర్ధన్, జిలుగుల ప్రవీణ్, కత్తుల కార్తీక్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



మరిపెడ : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గండి విష్ణు, ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. విద్యార్థుల భోజనం కోసం ప్రభుత్వం నాణ్యమైన బియ్యం అందిస్తున్నట్టు తెలిపారు. నిర్వాహకులు విద్యార్థులకు శ్రద్ధతో రుచికరంగా వండి వడ్డించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, వంట సామగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రపర్చుకోవాలని చెప్పారు.

కళలకు పుట్టినిల్లుగా పల్లెలు

చిన్నగూడూరు : పల్లెలు కళలకు పుట్టినిల్లుగా విలసిల్లుతున్నాయని అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామీజీ తెలిపారు. మండల కేంద్రంలోని ఆకేరు వాగు సమీపంలోని గంగమ్మ ఆలయం వద్ద దాశరథి కళాబృందం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రవచనాలు వెల్లడించారు. మానసిక ప్రశాంతత కోసం భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కళాబృందం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి భాస్కర్, సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధు, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు కొమిరెల్లి, అర్చకుడు నాగేశ్వర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలి



కురవి : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మాలోత్ కిషన్‌నాయక్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి రాజు హాజరై మాట్లాడారు. జూలై 3న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మల్లిడి కోటయ్య, నల్లపు సుధాకర్, జంగం ఉప్పలయ్య, కట్ల కృష్ణ, సయ్యద్ ఖాజా, పోతుగంటి మల్లయ్య, తగరం తిరుపతి పాల్గొన్నారు.

తండాలో పులి సంచారం..?

● నక్క పాదముద్రలని నిర్ధారణ

గార్ల : మండలంలోని బుద్దారం తండాలో బుధవారం అర్ధరాత్రి పులి సంచరించినట్టు తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పులి సంచరిస్తుండగా చూశామని కొందరు గ్రామస్తులు తెలిపారు. పులి పిల్లలా ఉందని గ్రామానికి చెందిన భూక్యా నంద్యా విలేకరులకు తెలిపారు. అటవీ అధికారులు గ్రామంలో పులి సంచరించిన అచ్చులను పరిశీలించారు. అవి నక్క కాళ్ల అచ్చులుగా నిర్ధారణ అయినట్లు ఫారెస్ట్ డీఆర్ఓ రమేశ్ చెప్పారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

‘సీతారామ’ నీటి కోసం ఐక్యఉద్యమాలు



బయ్యారం : బయ్యారం పెద్దచెరువుకు సీతారామ ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకొచ్చే వరకు ఐక్య ఉద్యమాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రామచంద్రునాయక్ తెలిపారు. అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో గురువారం చేపట్టిన నిరాహార దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ రోళ్లపాడులో హామీ ఇచ్చినా అమలు చేయకుండా ఇతర మార్గంలో నీటిని తరలిస్తూ ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా నీళ్లు అందించడంతోపాటు కాల్వలకు శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు జి.ఐలయ్య, బి.ఐలయ్య, జగ్గన్న, ముసలయ్య, రాజన్న, శ్రీను, బాబురావు, సైదులు, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

గార్ల : ఇల్లందులో జులై 4, 5 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి సీహెచ్.గణేశ్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో మహాసభల వాల్‌పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు జగన్, నాయకులు వీరన్న, లాల, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకోవాలి

కురవి : నాసిరకం విత్తనాలు, ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా నాయకుడు బాబన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించగా ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాలోత్ ఆలా, బానోత్ దేవేందర్, కుర్రి రమేశ్, బానోత్ మోహన్, వెంకన్న, సురేశ్, రాంబాబు, బుల్లి, మంగ్యా, ఉదయ్ పాల్గొన్నారు.

లయన్స్ సేవా తరుణి కమిటీ ప్రమాణ స్వీకారం



తొర్రూరు : స్థానిక లయన్స్ క్లబ్ భవన్‌లో లయన్స్ సేవా తరుణి సేవా కమిటీ గురువారం ప్రమాణస్వీకారం చేసింది. తొలుత అధ్యక్షురాలిగా వజినేపల్లి శైలజ, ప్రధాన కార్యదర్శిగా టీ.శ్రీదేవిరెడ్డి, కోశాధికారిగా రజని ఎన్నికయ్యారు. వారితో డాక్టర్ శారద ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం లయన్స్ క్లబ్ గవర్నర్ కన్నా పరశురాములు మాట్లాడారు. మహిళలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ గవర్నర్ తమ్మెర లక్ష్మీనర్సింహారావు, సేవా తరుణి మాజీ అధ్యక్షురాలు వజినెపల్లి దీప, రీజినల్ చైర్మన్ రేగూరి వెంకన్న, జోన్ చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలతో ప్రజాధనం వృథా

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంచంద్రునాయక్

మరిపెడ రూరల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృథా చేస్తోందని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జాటోతు రాంచంద్రునాయక్ విమర్శించారు. మండలం కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్టుహౌజ్ ఎదుట జాతీయ రహదారిపై ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి రావణాసురుడిని తలపించేలా పది తలలతో తయారు చేసిన సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంచంద్రునాయక్ మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో 20 రోజులుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాసమస్యలను గాలికొదిలేశారని మండిపడ్డారు. సోమ్లతండ, అబ్బాయిపాలెంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. సోమ్లతండాలో గిరిజనుడైన శ్రీనివాస్‌పై దాడి నేపథ్యంలో ఫిర్యాదు చేసిన పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అబ్జర్వర్ రేణుక, ధనలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షులు బత్తుల శ్రీను, గుగులోతు బట్టునాయక్, జినకల రమేష్, వెంకటేశ్వర్లు, కరుణాకర్‌రెడ్డి, పెద్దబోయిన ఐలయ్య, గుగులోతు రవినాయక్, తాజుద్దీన్, శేఖర్, రాజశేఖర్, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, భూక్య కృష్ణ, నరసింహారెడ్డి, అజ్మీర శ్రీను, రఘునందన్‌రెడ్డి, రాజు, గౌతమ్, రాజేష్, బుర్ర యాదగిరి పాల్గొన్నారు.



మరిపెడ రూరల్ : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కురవి : దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్యామల శ్రీనివాస్ అన్నారు. ఆ పార్టీ నెహ్రూనాయక్ వర్గం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గుడి సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల వెంకన్న, మాలోత్ హరిలాల్, బాదె వీరభద్రం, బానోత్ అవినాశ్, ముత్తిలింగం, ఉమ, రవినాయక్, రాందాస్, విష్ణునాయక్, లలిత, రవి, కోటి, ఆదాం, గుగులోత్ నవీన్, తరుణ్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

మహబూబాబాద్ రూరల్ : మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అయోధ్య గ్రామంలోని 191వ నంబర్ బూత్ పరిధిలో బీజేపీ మండల అధ్యక్షుడు పసుపులేటి నవీన్, బూత్ కమిటీ అధ్యక్షుడు చెక్కల గిరిబాబు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీను, కాముని శ్రీనివాస్, పోలింగ్ బూత్ సభ్యులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండల కేంద్రంలోని బూత్ నంబర్ 11, 12లో బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోడీ 9 ఏళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా ముద్రించిన కరపత్రాలు, బుక్‌లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్ గౌడ్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పూర్ణచందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్ : ప్రచారం చేస్తున్న పసుపులేటి నవీన్, తదితరులు

మేకపోతుల బండితో బోనాల పండుగకు..



కేసముద్రం : కేసముద్రం విలేజ్ నుంచి నెల్లికుదురు మండలంలోని నాగారంలో జరిగిన ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగకు భక్తులు మేకపోతుల బండితో మేళతాళాల నడుమ ఊరేగింపుగా తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి పట్నాలు వేసి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్నమళ్ల ప్రభాకర్, జెడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు కొమ్ము స్వాతి రాహుల్, సట్ల వెంకన్న పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా ఉపాధ్యక్షుడు బానాల రాజన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సర్వే చేసినట్టు తెలిపారు. ఇళ్ల స్థలాలు లేని, ఉన్నా ఇళ్లు కట్టుకోలేని, అర్హులైనా వృద్ధాప్య పింఛన్ అందక, గడువు ముగిసి బీసీ కుల వృత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంతోపాటు బీసీలు లక్ష రూపాయల రుణం కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని చెప్పారు. సమావేశంలో నాయకులు అనంతచారి, దోమల జ్యోతి, శశిరేఖ, సుమతి, అనసూయ, లచ్చమ్మ, వజ్రమ్మ, శ్రీదేవి, చైతన్య, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.